కవర్ స్టోరీ



# హికికోమోరి... కొత్త మహమ్మారి

తన పేరేదైతేనేం. కాసేపు మీకు నచ్చిన పేరే పెట్టుకోండి. తనది ఓ అందమైన జీవితం. చూసేవారికి అసూయ కలిగించే కెరీర్. ఏ మజిలీలోనూ వెనకబడింది లేదు. స్కూల్, కాలేజ్ చదువులను అలవోకగా దాటేశాడు. ఎంట్రెన్స్ టెస్టుల్లో టాప్ ర్యాంకులు సాధించాడు. నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరు రత్నాల్లాంటి పిల్లలు. ఆఫీసులో తన మాటకు తిరుగులేదు. ఎంత క్లిష్టమైన ప్రాజెక్ట్ అయినా తనే ఆపద్బాంధవుడు. దేవుడు అడిగితేనే వరం ఇస్తాడని అంటారు. కానీ తనకు అడక్కుండానే, ఒకదాని తర్వాత మరొకటిగా వరాలూ ఇస్తున్నట్టే కనిపిస్తుంది. అలాంటిది... తను అకస్మాత్తుగా తన స్నేహితులతో మాట్లాడటం మానేశాడు. మొహాన నవ్వు లేదు. పలకరిస్తే జవాబు సరిగా రాదు. ఇంకొన్నాళ్లకు ఉద్యోగానికి కూడా రాజీనామా చేసేశాడు. ఇంటికి వెళ్లినవాళ్లకు, తను గదిలోంచి బయటికి వచ్చి కనిపించడు. ఏం జరిగిందని అడిగితే కుటుంబసభ్యుల దగ్గరా సరైన జవాబు లేదు. ఇంతకీ తను... ఒంటరితనాన్ని ఎంచుకున్నాడు. తనలోకి తనే కూరుకుపోతున్నాడు. సమాజం నుంచి దూరమైపోతున్నాడు. తన పేరేదైనా కానీ. ఒక్కడు మాత్రమే ఈ పరిస్థితిని ఎదుర్కోవడం లేదు. ఈ నిర్బంధ ఒంటరితనం కోట్లాదిమంది ఎంచుకుని తగిలించుకుంటున్న పంజరం. హికికొమోరి అనే ఓ జపనీస్ ట్రెండ్ ఆధారంగా, మహమ్మారిలా మారుతున్న ఒంటరితనం గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది!

... కె.ఎల్. సూర్య